# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 287
పేజీలు : 08 | వెల: రూ.5/-
శనివారం
ఆగస్టు 23, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net





8లో..

## పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర

- అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- గ్రామ గ్రామానికి సీసీ రోడ్ల మంజూరు
- మహిళా సంఘాలలో ప్రతి మహిళచేరాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

# టీచర్లా.. రాక్షసులా..?



విద్యార్థుల జీవితాలతో చెలగాటం

- తాగు నీటిలో పురుగుల మందు కలిపిన గురువు
- 11 మంది విద్యార్థులకు అస్వస్థత
- అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఘటన
- నలుగురిని సస్పెండ్ చేసిన కలెక్టర్

వివరాలు2లో..

గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః అన్న శ్లోకం అర్థాన్ని నేటి గురువులు మార్చేస్తున్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు మెరుగైన విద్యాబుద్ధులు నేర్పించి వారిని భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాల్సిన ఉపాధ్యాయులు విచక్షణ కోల్పోయి తాగు నీటిలో పురుగుల మందు కలిపి 11 మంది విద్యార్థుల అస్వస్థతకు కారణమైన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో వెలుగు చేసింది. ఉపాధ్యాయుల మధ్య ఉన్న విభేదాలు విద్యార్థులకు ప్రాణ సంకటంగా మారాయి. ఎస్ఓ (హెచ్ఎం), సైన్స్, మాథ్స్ టీచర్ల మధ్య ఉన్న గ్రూపు తగాదాల కారణంగానే విద్యార్థులను ఆగం చేసే కుట్ర జరిగిందన్న ప్రచారం సాగుతోంది. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రాజేందర్ తాగు నీటిలో మోనో పురుగుల మందు కలపడంతో ఆ నీటిని తాగిన విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు గుర్తించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ రాహుల్ శర్మ టీచర్ రాజేందర్, సిబ్బంది వేణు, సూర్యప్రకాశ్, వంటమనిషి రాజేశ్వరిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధ్యాయుల మధ్య విభేదాలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే కఠిన చర్యలు తప్పవని విద్యార్థులకు పరామర్శించేందుకు ఆస్పత్రికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు.

- వరంగల్ వాయిస్, మల్హార్







## ఏసీబీ ట్రాప్‌లో డోర్నకల్ సీఐ

- గన్ మెన్ రవి కూడా అరెస్ట్
- రూ.30వేలు లంచం తీసుకుంటుండగా అదుపులోకి

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్ లో సీఐగా విధులు నిర్వర్తిస్తున్న రాజేష్ కుమార్ ను శనివారం సాయంత్రం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మహబూబాబాద్ కు చెందిన భూక్యా హోంజీ కుమారుడు సురేష్ వద్ద లంచం తీసుకుంటుండగా సీఐని అదుపులోకి తీసుకున్నారు. డోర్నకల్ పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న అవినీతిపై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని బాధితుడి ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి ఏడు గంటలు కావస్తున్నా సీఐ ఇళ్లు, కార్యాలయంలో సోదాలు జరుగుతూనే ఉన్నాయి. (మిగతా 8లో..)

## 25, 26న మీనాక్షి నటరాజన్ పర్యటన

- జనహిత పాదయాత్రలో పాల్గొననున్న టీపీసీసీ అధ్యక్షులు
- చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం
- ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రులు లక్ష్మణ్, సీతక్క



8లో..



2లో..

## శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో ముందంజ

- డాక్టర్ కడియం కావ్య
- జాతీయ స్పేస్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ